క్లుప్తంగా

ఉపాధి హామీ పనుల పరిశీలన

ముదిగొండ: మండలంలోని వెంకటాపురం, మేడేపల్లి, కట్టకూరు, మాధాపురం గ్రామాల్లో మంగళవారం జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి పరిశీలించారు. ఆయా గ్రామాల్లో చేపడుతున్న పంట కాలువ పూడికతీత పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. పనులవద్ద సమస్యలుంటే తెలియజేలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రంగనాయకమ్మ, ఈసీ వెంకట్, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షపాత నమోదు యంత్రం..



యంత్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ముదిగొండ: స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న వర్షపాత నమోదు యంత్రాన్ని డిప్యూటీ ఎస్‌ఓ ఆర్.గులాబ్‌సింగ్ మంగళవారం పరిశీలించారు. పర్యవేక్షణలో భాగంగా వర్షపాత నమోదు యంత్రాన్ని పరిశీలించారు. అదే విధంగా పెసర పంటను పరిశీలించి పంట దిగుబడిని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, ఏఎస్‌ఓ సుమన్‌లు పాల్గొన్నారు.

వినతి..



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కల్లూరురూరల్: గతేడాది నవంబర్‌లో కులగణన కుటుంబ సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు, సీసీఎల్‌ఎస్‌కు అటెండెన్స్ సర్టిఫికెట్లు ఎన్యూమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రెమ్యూనేషన్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కల్లూరు తహసీల్దార్ పులి సాంబశివుడికి మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ఇన్‌చార్జ్ కార్యదర్శి కొడిశాల విజయ్‌కుమార్, మండలాధ్యక్షుడు రాయల నాగేశ్వరరావు, కోశాధికారి వేముల శ్రీనివాస్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ జి.సుధీర్, హెచ్‌ఎం అమర్లపూడి చక్రవర్తి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం గ్రామంలో సోమవారం ఈడా శ్రీనుకు చెందిన ఆవు మేతకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ తగలటంతో షాక్ గురై మృతి చెందిందని, ఆవు విలువ రూ.30 వేలు ఉంటుందని బాధిత రైతు ఈడా శ్రీను వాపోయాడు.

రంజాన్ తోఫా పంపిణీ



సామగ్రి అందజేస్తున్న నాయకులు

బోనకల్: మండల కేంద్రంలోని కొత్త మసీద్‌లో ముస్లీం ఐక్యసంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 400 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను మంగళవారం సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ మాట్లాడుతూ.. ముస్లింలకు రాజీవ్‌వికాస్ రుణాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. సెంట్రల్ కమిటీ సభ్యులు షేక్ జానీమియా, షాజాహాన్, చాంద్‌పాషా, మీరాసాహెబ్, రఫీ, దస్తగిరి, బాబు, రంజాన్, షరీఫ్ పాల్గొన్నారు.

సమస్యలపై సర్వే

ఎర్రుపాలెం: మండలంలోని కంద్రిక గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకుగానూ పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్యలు ఇంటింటి సర్వే నిర్వహించారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రైతు భరోసా, పంట రుణాలు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 29న ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆరుగ్యారంటీల అమలు, స్థానిక సమస్యల పరిష్కారానికి ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. నాయకులు వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, రాజు, శివ ఉన్నారు.

బోర్ల మరమ్మతులు ప్రారంభం

కల్లూరు: వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తుగా పంచాయితీ ఈఓ నందిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పాడైపోయిన బోర్లకు మరమ్మతులు చేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

మజేదార్ హరీస్!

రంజాన్ ప్రత్యేకం

- నోరూరించే వంటకానికి తగ్గని ఆదరణ
- ఏటా రంజాన్ మాసంలోనే లభ్యత

సత్తుపల్లి: రంజాన్ మాసం వచ్చిందంటే.. ఘుమఘుమలాడే వంటలు నోరూరిస్తుంటాయి. చికెన్‌తో తయారుచేసే హరీస్.. మటన్‌తో చేసే హలీం రుచులు మాంసం ప్రియులను ఆకట్టుకుంటాయి. సత్తుపల్లిలో నెల రోజుల నుంచి హరీస్ రుచులను మాంసప్రియులు ఆస్వాదిస్తున్నారు. రంజాన్ మాసంలో మాత్రమే వండే హరీస్‌కు మంచి డిమాండ్ ఉంటుంది. రూ.110కు 500 గ్రాములు, రూ.250కి ఫ్యామిలీప్యాక్ అందిస్తున్నారు. చికెన్‌పై ప్రజల్లో అపోహలు ఉన్నా.. హరీస్‌కు మాత్రం ఆదరణ తగ్గలేదు.

ఆరుగంటల కష్టం..

హరీస్ బహుకష్టమైన వంటకం. ఆరు గంటలు ఇద్దరు మనుషులు శ్రమిస్తేనే హరీస్ తయారవుతుంది. చికెన్ 21 కిలోలు, రవ్వ 13 కేజీలతో పాటు అల్లం, వెల్లుల్లి, ధనియాలు, గరంమసాలా, తగినంత సుంగధ ద్రవ్యాలతో దీన్ని తయారు చేస్తారు. ముందుగా మండీ బట్టి గిన్నెలో చికెన్ ఉడికిస్తారు. ఆ తర్వాత లాల్‌మిర్చి, పసుపు, ఉప్పు కలిపి బయటకు తీస్తారు. మసాల దినుసులన్నీ నీళ్లతో వేడిచేసి రవ్వను కలిపి చివరిలో చికెన్ కలిపి మూడు గంటల పాటు ఘోటాతో (సుత్తి లాంటి కర్ర) తిప్పితే పసందైన హరీస్ తయారవుతుంది.



సత్తుపల్లిలో ఏర్పాటుచేసిన హరీస్ స్టాల్



హరీస్ ప్యాకింగ్..

రుచి చూడాల్సిందే...



రంజాన్‌లో హరీస్, హలీం రుచి చూడాల్సిందే. ఒకప్పుడు ఖమ్మం, హైదరాబాద్ నుంచి తెప్పించుకుని రుచి ఆస్వాదించేవాళ్లం. ఇప్పుడు సత్తుపల్లిలో తయారు చేస్తుండడంతో హరీస్ రుచులను ఆస్వాదిస్తున్నాం.

– ఎస్‌కే.ఫయాజ్ అలీ, సత్తుపల్లి

హైదరాబాద్ మాస్టర్లతో..



హరీస్ వంటకాన్ని తయారు చేసేందుకు ప్రత్యేకంగా హైద్రాబాద్ నుంచి మాస్టర్లను తీసుకొచ్చాం. సాయంత్రం 5–30 నుంచి రాత్రి 10–30గంటల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. మంచి ఆదరణ లభిస్తోంది.

– పఠాన్ జుబేర్‌ఖాన్, సత్తుపల్లి

బడలిక దూరం చేసే గంజి

- మసీద్‌ల వద్ద ఉపవాస దీక్షాపరుల కోసం తయారీ

సత్తుపల్లి: రంజాన్ మాసంలో ముస్లింలు సాయంత్రం ఉపవాసం విరమించాక హలీమ్ తినేందుకు ఎంతగా ఇష్టపడతారో.. గరంగరం గంజి తాగేందుకూ అంతే ఇష్టం చూపిస్తారు. రోజంతా ఉపవాసం ఉన్న వారు ద్రవపదార్థమైన వేడివేడి గంజి(జావ) తాగితే మంచిదని భావిస్తారు. ఏటా రంజాన్‌మాసంలో జిల్లాలోని మసీదుల్లో ఈ పసందైన వంటకాన్ని తయారుచేస్తారు. దీక్ష విరమించే సమయంలో ముస్లింలు దీనిని సేవిస్తే బడలిక తీరుతుంది. ముస్లిమేతరులు కూడా గంజి రుచి ఆస్వాదిస్తారు. వేడివేడి గంజిలో బూందీని కలుపుకొని సేవిస్తే అద్భుతంగా ఉంటుందని చెబుతారు.

తయారీ ఇలా..

మసీదులలో ఉపవాసదీక్ష పరుల కోసం గంజి(జావ)ని తయారు చేస్తారు. బియ్యం రవ్వ, టమాట, ఉల్లిగడ్డ, క్యారెట్, కొత్తిమీర, పచ్చిమిర్చి, మంచినూనే, పప్పు, ప్రత్యేక మసలా దినుసులను వినియోగిస్తారు. కొన్ని సమయాల్లో మటన్ ఖైమాను కూడా వాడతారు. సుమారు ఐదారు గంటలు బాగా మరిగించి ఘుమ ఘుమలాడే గంజిని సిద్ధం చేస్తారు.



మసీద్ వద్ద గంజి తయారీ



గంజి సేవిస్తున్న ముస్లింలు

బడలిక తీరుతుంది..



గంజి సేవించటం వల్ల ఉపవాస దీక్ష బడలిక తీరుతుంది. దీంట్లో బలవర్ధకమైన ఆహారం ఉండటం వల్ల శరీరానికి పోషకాలు లభిస్తాయి. రోజంతా ఉపవాసం ఉండటం వల్ల గంజిసేవించటం ఆరోగ్యానికి మంచిది.

– ఎండీ.కమల్‌పాషా, సత్తుపల్లి

ఎన్నో ఏళ్లుగా..



గంజి ఎన్నో ఏళ్లుగా ఉపవాస దీక్ష విరమణ సమయంలో సేవించటం ఆనవాయితీగా వస్తుంది. మసీద్‌లో గంజి తయారీకి యువకులు ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తుంటారు. ఇతర మతస్తులకు కూడా గంజిని ఇస్తుంటాం.

– ఎస్‌కే.మౌలాలీ, సత్తుపల్లి

కొలతల్లో తేడాలు.. సంతకం లేకున్నా వేతనాలు



ఓపెన్ ఫోరంలో పాల్గొన్న అధికారులు

కారేపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులపై సింగరేణి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఏపీడీ చంచు శ్రీనివాసరావు ప్రొసిడింగ్ అధికారిగా వ్యవహరించారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలోని 41 గ్రామపంచాయతీల్లో జరిగిన పనులపై డీఆర్‌పీలు నివేదికలు సమర్పించగా కూలీలు, సామగ్రి కలిపి రూ.7,45,39,985 వెచ్చించినట్లు తెలిపారు. అయితే, కూలీల మస్టర్లపై అధికారుల రోల్‌కాల్ లేకపోవడం, కొలతల్లో తేడాలు, కూలీల సంతకాలు, హాజరు లేకుండా వేతనాల చెల్లింపులు, హాజరు గణన, పనిప్రదేశంలో తేడాలు, అర్హత లేని వారికి పని కల్పించినట్లు తేలగా పని ప్రదేశంలో టెంట్లు, కూలీలకు ఇతర వసతులు కల్పించకుండానే నిధులు డ్రా చేసినట్లు తేలిందని వెల్లడించారు. ఈ మేరకు పలు గ్రామపంచాయతీల్లో సిబ్బంది నుంచి రికవరీకి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీదేవి, డీవీఓ సక్రియా, క్వాలిటీ కంట్రోల్ డీఈ వీరయ్య, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ రవీంద్రప్రసాద్, ఏపీఓ బాణోతు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

తల్లాడ: మండలంలోని మల్లవరంలో మంగళవారం అభయాంజనేయ స్వామి దేవాలయ పదో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రవికుమార్, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, దుగ్గిదేవర వెంకట్‌లాల్, వెంకటరామారావు, సత్యం, శ్రీను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడికి నాయకులు



శివచరణ్‌రెడ్డితో నాయకులు

ఎర్రుపాలెం: ఢిల్లీలో మంగళవారం డియస్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి మండలానికి చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వేజండ్ల సాయికుమార్, దేవరకొండ రాజీవ్‌గాంధీ తరలివెళ్లారు. తెలంగాణా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్‌రెడ్డితో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు.

రుణమాఫీపై చేతులెత్తేసిన ప్రభుత్వం



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా: రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షలు పైన ఉన్న వారి రుణాలు మాఫీ చేస్తామని చెప్పలేదని చేతులెత్తేయడం మోసపూరిత చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం వైరా బోడేపూడి భవన్‌లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రూ. 2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేయకుండా రుణమాఫీ ప్రక్రియ పూర్తయ్యిందని అసెంబ్లీలో ప్రకటించడం సిగ్గు చేటన్నారు. ఎలాంటి మినహాయింపు లేకుండా రూ.2 లక్షల లోపు రుణాలున్న ప్రతీ రైతు రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రమారావు, వడ్లమూడి మధు, సంక్రాంతి నరసయ్య, రామకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అరెస్ట్‌పై నిరసన

సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్‌లో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు మంగళవారం ధర్నా, మానవహారాలు, ర్యాలీలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



మధిర: ధర్నా నిర్వహిస్తున్న ఆశావర్కర్లు



కారేపల్లి: రాస్తారోకో..



ఏన్కూరులో..



బోనకల్‌లో..



వైరా: మానవహారం నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు

'నవోదయ' ఫలితాల్లో ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న యాజమాన్యం

ఏన్కూరు: ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన నవోదయ పరీక్ష ఫలితాల్లో ఏన్కూరు ఉషోదయ పాఠశాల విద్యార్థి డి.జశ్వంత్‌రామ్ ప్రతిభ కనబరిచి సీటు సాధించాడు. ఈ మేరకు జశ్వంత్‌రామ్‌ను ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వరావు, ఏఓ సీహెచ్.నర్సింహారావు, ఉపాధ్యాయులు శ్యామ్, శారద, ఐశ్వర్య, తేజ, మణి, రాము అభినందించారు.



ధారుణ్య

తల్లాడ: స్థానిక బాల భారతి విద్యాలయం విద్యార్థిని పుప్పాల ధారణ్య నవోదయ పాఠశాలలో ప్రవేశానికి అర్హత సాధించింది. ఈ సందర్భంగా ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, ఏఓ శశాంక్, ఉపాధ్యాయులు ధారుణ్యను మంగళవారం అభినందించారు.

దళారులను నమ్మొద్దు..



సర్టిఫికెట్ అందజేస్తున్న తహసీల్దార్ రాంబాబు

మధిర: ఏదైనా సర్టిఫికెట్ మంజూరు కోసం దళారులను నమ్మవద్దని, నేరుగా తహసీల్‌కి వచ్చి తీసుకోవాలని తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు అన్నారు. మండలంలోని రాయపట్నం ప్రాథమిక పాఠశాలలో మొత్తం 19 విద్యార్థులకు మంగళవారం డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు మంజూరు చేశారు. పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ వై.ప్రభాకర్‌తో కలిసి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులందరికీ ఒకేసారి సర్టిఫికెట్లు జారీచేయడంతో తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం డేవిడ్ రాజు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వేంసూరు: రైతుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పని చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయనంద్ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కల్లూరుగూడెంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పుచ్చకాయల సోమిరెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, కనమతరెడ్డి రంగారెడ్డి, బొమ్మ నబోయిన వెంకటేశ్వరరావు, గంధ్ర నరోత్తమరెడ్డి, మందపాటి రాఘవరెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

సత్తుపల్లి: ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి అన్నారు. సత్తుపల్లిలోని రావి వీరవెంకయ్య భవనంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడగా నాయకులు రావుల రాజబాబు, కొలికపోగు సర్వేశ్వరరావు, చప్పిడి భాస్కర్ పాల్గొన్నారు.

కొణిజర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ దళారులకు, మధ్యవర్తులను బాగు చేసే విధంగా మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా తాత్సారం చేస్తుందని, వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి అన్నారు. మంగళవారం మండలంలో మొక్కజొన్న కల్లాలను ఆమె స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో ఊరూరా మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేశామన్నారు. దళారులు ధర తగ్గించి వారి ఇష్టం వచ్చినట్లు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలానా, జగదీష్, కృష్ణయ్య, వెంకన్న పాల్గొన్నారు.



సత్తుపల్లి: మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి



కొణిజర్ల: మాట్లాడుతున్న చంద్రావతి

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



చింతకాని: మాట్లాడుతున్న సుధాకర్



తల్లాడ: మాట్లాడుతున్న రాఘవరావు

చింతకాని: కేంద్రంలో ప్రధాని మోదీ అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సుధాకర్ అన్నారు. మండల పరిధిలోని వందనం గ్రామంలో మంగళవారం పార్టీ మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోదీ తీసుకొస్తున్న ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదుల వీరభద్ర, బీజేపీ మండల అధ్యక్షుడు కొండా గోపి, నాయకులు అనగాని రామారావు, ఇమ్మడి సత్యనారాయణ, షేక్ సిద్దుమియా, కొరిపల్లి శ్రీనివాసరావు, మంగయ్య, సికిందర్, తాతా రావు, సురేష్, సత్తెనపల్లి గోపి, నారపోగు నర్సింహారావు, ప్రవీణ్, రామకోటయ్య ఉన్నారు.

తల్లాడ: తల్లాడలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఒకే దేశం–ఒకే ఎన్నికపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ... ఒకే ఎన్నికతో ఖర్చు తగ్గించి ప్రజాధనం వృథా కాకుండా కాపాడొచ్చన్నారు. పార్టీ మండల అధ్యక్షులు చల్లా నాగులు అధ్యతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు సంగీతం సాయిచంద్, రాయల రమేష్, బాలాజీ నాయక్, వేమారెడ్డి, పులి వెంకటేశ్వర్లు, ఉద్దగిరి రామారావు, చౌడా నాగేశ్వరరావు, సామినేని వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రింగ్‌సెంటర్, ఎస్‌బీఐ(పాతసెంటర్ ఏడీబీ) బ్యాంక్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ నర్సింహా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుళ్ల నర్సింహారావు, తోట సుజలరాణి, ఇమ్మినేని ప్రసాద్, ఎండి.కమల్‌పాషా, దొడ్డా శ్రీనివాసరావు, పింగళి సామేలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌విందు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వెంగళరావునగర్ మసీద్‌లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముస్లింలకు ఇఫ్తార్ విందు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సదర్ సలీం, షేక్ నాగుల్‌మీరా, మస్తాన్‌వలీ, కరీముల్లా రాజా, ఇస్మాయిల్, ముబారక్, బషీర్, రహ్మాన్, చాంద్‌పాషా, ఎజాజ్, షాబాజ్ ఉన్నారు.

కల్లూరు: ఎన్‌ఎస్‌పీలోని మసీదే కౌసర్ మసీదులో మంగళవారం రాత్రి జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌విందు నిర్వహించారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ జాతీయ మాజీ అధ్యక్షులు ముజబుర్ రహమాన్ రంజాన్ పర్వదినం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండీఓ చంద్రశేఖర్, ఈఓ నందిశెట్టి నాగేశ్వరరావు, జమాతే ఇస్లామి హింద్ సభ్యులు అమీరుద్దీన్, ఎండీ.ముజాహిద్, ఎస్‌కె.సుభాని, జలాలుద్దీన్, ఖాదరి, బడేమియా, మధార్ సాహెబ్, ఎస్‌డీ ఇషాక్, షేక్ సైదా, ఎండీ.నయామ్‌పాషా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, మాజీ ఎంపీటీసీలు మాదిరారాజు లక్ష్మణరావు, దామాల రాజు తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్: విందు వడ్డిస్తున్న దయానంద్



కల్లూరు: జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో..